ప్రహ్లాద

[నాటక భజన కీర్తనలు]

ఇది

బళ్ల సీతారామరాజకవి గారిచే

రచియింపఁబడి

ఆచంట గోవిందయ్యగారి

ద్రవ్యసహాయంబున

[illegible]

శ్రీ [illegible] ముద్రాక్షరశాలయందు

మల్లిడి సత్తిరెడ్డిగారిచే ముద్రింపఁబడి

గ్రంథకర్తగారిచే ప్రకటింపఁబడినది.

1928

[దీని వెల **0—6—0**

ప్రహ్లాద



(హిరణ్యకశపుని కొలువుకూటము)



[ప్రవేశము హిరణ్యకశపుడు

హిర:—ఓ త్రిమస్తక, త్రిలోచన, శకుని, శతబాహు, నముచి, పులోమజ విప్రజిత్యాది మంత్రిప్రముఖులారా!

విప్ర:—యేమి శెలవు మహాప్రభో!

హిర:—హితులారా!

ఉ॥ వింటిరే నా సహోదరుని వెన్నుడు కంటనుజూడలేక తా
కంటకుడయ్యు ధాత్రికిటి కాయముబూని రసాతలంబునన్
వెంటనుబట్టి జీల్చెనని బాంధులు దెల్పిరి నేడు శ్రీహరిన్
వెంటనెద్రుంపకున్న ఘనవీరుడనే దితి కగ్రజుండనే॥

విప్ర:—అయ్యయో! ఏమి! ఏమి! ఎంత కర్ణకఠోరవాక్యములు వింటిమి.

శత:—అతడు సాధారణుడా! గౌరీరమణుని గూర్చి, అఖండ తపం బాచరించి, లెక్కలేని వరంబులు గొని, యుక్కుమిగిలి సంచరించు మహావీరుడు నేడు చిత్రవధిలో జిక్కెనా! ఏమి కాలమహిమ.

హిర:—యేలచిక్కడు. ఆవులచే గాని, హయములచే గాని, మేకలచే గాని, కాకులచే గాని, అమరులచే గాని, మనుజులచేగాని, ఆయుధములచే గాని, అస్త్రములచే గాని, వ్యాళములచే గాని, వ్యాఘ్రములచే గాని, తనకు దోచిన జాతుల నెంచి, వాటిచే తన కేయపాయము రాకుండ వరములాశించి గడించె గాని పందిమాట మరచె,

నంముచే అకటా రూపము గైకొని మా హిరణ్యాక్షుని ఇంత చేసెను. కానిమ్ము, కానిమ్ము. వంటయింట గల కుందేలు ఎందుపోగలదు.

గీ. హరినిబట్టి నాదు కరవాలమున జెక్కి వానిరక్తంబు వసుధలోన
తమ్మునకు నేను దర్పణంబును జేయ గాంచకున్న హిరణ్యకశ్యపుడనే॥

కీర్తన, రూపకం — కాంభో. రాగం

మోసపని చేసెను శ్రీ। కాంతుడు నేడు। చేయి కాని॥ మో॥
సంతతము మరచిపోని సరిలేని పగచే। నన్ను పిలిచె॥ మో॥
తిన రూపముచే నాతడు। తమ్ముని మొనటను నిలచియు
అనిసలిపిన వానిబలిమి। [illegible] మును అల్లుగాక
విసమున [illegible]। [illegible]
ఘనుడనంచు [illegible]। [illegible]॥ మో॥
వనమునందు [illegible]। [illegible]
[illegible] కేసర [illegible]
[illegible] నీమని [illegible] నా [illegible]
[illegible]॥ మో॥

వ॥ అని హిరణ్యకశిపుడు [illegible] తపమాచరింప మందరాచలమునకు జని వాడు [illegible] ఊర్ధ్వబాహుడై దారుణతపంబు చేయుచుండ, నావార్త దేవతలు విని, లీలావతి గర్భంబున అసురకులనాశకుడగు [illegible] సహాయుడునగు వీడు జనించిన మరింత గర్వించి మనలను బాధించు గాన, వాడు రాకముందే ఆమెను స్వర్గలోకంబునకు గొనిపోయి బాలుని సంహరించిన శుభమగునని దేవేంద్రుడు లీలావతిని చెరబట్టి రథముపై బెట్టి స్వర్గమునకు దోలుకొనిపోవు మార్గమున నారదుండు జూచి,

కీర్తన

విడువిడు దేవేంద్ర । ఈవేలవిని గుణసాంద్ర
పడతికడుపులో హరిభక్తుడుగలడు హేతుడు॥ విడు॥
లేనిపోనినింద । నువ్వుబూనుట పసందా
దీనిమగడు ఖరుడు అతిఘోరుడు రణశూరుడు సుమీ॥ విడు॥
సురరాజువగునా । ఈసుందరినిటు చెరగొన
ధరను బల్లె సీతారాము నాసవరము జేగలడు॥ విడు॥

వ॥ అని నారదుండు చెప్పిన,

దేవేం:—అయ్యా! బాలునికొరకై యిట్టిపని గావించితి గాని నిష్కాంతిపై భ్రాంతిపడితిగాదు గాన నీకాంతను తమకడ నుంపుడు. నాకు ననుజ్ఞనొసంగుడు.

అని దేవేంద్రుడు స్వర్గంబునకుబోయె. నారదుండామెనుజూచి, అమ్మా! కాలాంతరమున నీపతి వచ్చునందాక నామొద్దనుండుము. నీకే లోపంబును రాదు.

కీర్తన

అమ్మా సేవించుచుండవే । భయమేమి లేదు॥ అమ్మా॥
నమ్మినను నామాటలు । నిజమ్ము లక్ష్మీవిభుడుగలడు॥ అమ్మా॥
సకలాంతర్యామియగు హరి । సర్వేశ్వరు డతిరూపుడు
అఖిలంబును సర్వసాక్షి ఆదిదేవ దాత్రిత పా
లుడు పాపదూరుడు । పలుకు సంతతమును దానిమేటి యా
నికరమైన గోపాలుడు । నిన్నేలును ఈధాత్రిలో॥ అమ్మా॥

గీ॥ అనుచు నారదుండు అతివకు బోధింప
గడుపునందు నున్న గడుచు బాలు
డన్ని నేర్చితాను హరిభక్తుడై యుండె
పుడమిలోన వాని పుణ్యమేమి॥

వ॥ అంత కొంతకాలమునకు హిరణ్యకశపుని తపోవేడిమికి దేవతలోర్వజాలక సత్యలోకమున కేగి,

కీర్తన

సరస్వతి మనోహర । హరార్చితా నమో
నమో నమో నమో నమో । కరుణజూచి బ్రోవరా
నమో నమో నమో॥ సర॥
సకలలోకములను జేసి । నాకు దేవరా రావే బ్రోవవే
నికరమయినదేవరా । నమో నమో నమో॥ సర॥
అల హిరణ్యకశపుడు తపమాచరించెరా వేసి కోర్వమూ
జలజనాభతనయా । నమో నమో నమో॥ సర॥

కం॥ విధికొడుకు తపమువేడిమి
కతి తపాల వైతిమింక । నలజడి నమరా
పతినుండ వెరతు మయ్యా
గతి మాకిట దేవదేవా । కారుణ్యనిధీ॥

వ॥ అని వేడిన పద్మోద్భవుండు హంసవాహనారూఢుండై హిరణ్యకశపునికడకు వచ్చి,

కీర్తన

మెచ్చితి లే లెమ్మా ఇదో అచ్చా నీకోర్కెలిత్తు॥ మెచ్చి॥
మచ్చికయిన నిన్నుబోలిన । మాన్యులుగలరా సోదర॥ మెచ్చి॥
ఓ సురారి కులజా ఇటు నుగ్రమయిన తపము మరి
జేసిజూపినవారు లేరు । జేయువారు లేరు సరి సరి
ఈసమాధిజాలింపుము । ఇక మెచ్చితి నమ్ముము యా
యాసమేల నన్ను జూడు । నబ్జభవుడ నిదె వచ్చితి॥ మెచ్చి॥

వ॥ ఓయి కశ్యపాగ్రజా! లెమ్ము. నీ తపమునకు మెచ్చితి. ఏవేమిగోరినను ఇయ్యనున్నవాడ.

హిర:—దేవా! గోరుచున్నాడ నొసంగుము.

శా॥ గాలిన్ గుంభినినగ్నినంబువుల నాకాశంబునన్ దిక్కులన్
కేలంపున్నను దమఃప్రబల భూరిగ్రాహ రక్షో మృగ
వ్యాళాదిత్య నరాది జాతు కలహావ్యాప్తిన్ సమస్తాస్త్ర శ
స్త్రాళిన్ మృత్యువులేని జీవనము లోకాధీశ ఇప్పింపవే॥

వ॥ అని గోరిన ధాత త్రిభువనజయాబగునని నాతనికోర్కలిచ్చి, తన నెలవునకున్ జనియె. నంత హిరణ్యకశపుడు అబ్జభవునిచే సకలవరంబులు నొంది పురంబునకేతెంచి నారదునిచే సకలవృత్తాంతంబు లెరింగి, కోపోద్దీపిత మనస్కుండై,

కీర్తన

తెలిసెగా దేవేంద్రా నీకు । తేటలెల్ల నేను ధీ ధీ
బలుడ నేననుచు మదిలోపలను చాలా గర్వమేలా
తులువా నిన్ను నొక్కగడియలోపల । ద్రుంపకున్న నాపగదీరున
నిలువు నీపురంబు ముట్టడించెద । నీలవర్ణ నిఖిలదేవ పాలక॥ తెలె॥

వ॥ మంత్రులారా! నేనింటలేనపుడు మాయింట నసురారిపడి యింటనుండై ఎంతటి క్రూరకార్య మాచరించెనో గంటిరా?

సీ॥ లెండు దానవులార లేశంబునిలువంగ బనిలేదు
దేవేంద్ర పట్టణంబు ముట్టడింపగవలె
మునితపస్స్వాధ్యాయ మఖముల జెరిచి
హోమములు పాడు గావింపవలె
విష్ణు గలడన్నచోటుల బరికించి
వారి కంటబడకయున్న దగ్ధంబులును చేసి
దైత్యారులనుబట్టి చెరలవేయించి శ్రీకరముమీర

గీ॥ మూడులోకంబు లొకరీతి నేడు నేల
కున్న నాకేది సత్కీర్తి కువలయమున

ఓ! దీనావనా శరణాగతత్రాణా శ్రీ! శ్రీమన్నుత
శత బాహులు మహాత్మ్య సత్ గణములార॥

వ॥ ఇట్లు ఎంచి హిరణ్యకశిపుడు సమస్తలోకములను ముట్టడించి తన పగవారినెల్ల చెరసాలలో నుంచి తదేకచక్రముగా రాజ్యంబు చేయుచున్న తరి నొక శుభదినంబున లీలావతికి పుత్రరత్నంబు కాడమెనని చారులు విన్నవింప రాజు సంతసిల్లి లాగిని,

ఓ మంత్రివర్యా! మనకు పుత్రోత్సవము గలిగెను గనుక మనము చెరవేయించిన సురాసుర యక్ష గంధర్వ కిన్నెరాది మహావీరులను తక్షణమే విడిపించుము. బ్రాహ్మణులకు చక్కెర పంచి పెట్టుమనుము. అష్టదిక్పాలకులను పంచభూతములను స్వేచ్ఛగా సంచరించుమనుము.

మంత్రి:—చిత్తము. స్వామీ!

హిర:—మంత్రివరా! నా కుమారునకు ప్రహ్లాదుని నామ వేడుకయగుచున్నది. కాన నాదిసిరాకు కల్పింపుము.

మంత్రి:—చిత్తము. ఇదుగో వచ్చుచున్నాను.

ప్రహ్లాదుడు

కీర్తన

రాం రాం రాం రాం రాం రాం రాం సీత
రాం రాం రాం రాం రాం రాం రాం రామసీత॥ రాం॥
రామభజనవిడవద్దే మనసా। రాజ్యభోజ్యములు వద్దేమనసా॥ రాం॥
పాపపుపనులకు బోకేమనసా। భగవంతునిస్మరియింపవేమనసా
ఆపద్బాంధవుడతడే మనసా। అన్నిటికిని హరికర్తే మనసా॥ రాం॥
దుష్టులతో స్నేహించకె మనసా। శిష్టులతో కలహించకు మనసా
వ్యర్థబుద్ధులను విడువవలె మనసా। సృష్టికి ప్రియుతడేమనసా॥ రాం॥

కాయము నిజమని యెంచకె మనసా । కాయజు వలలో బడకే మనసా
హేయము యీ నా సంసారము మనసా । ఏడ సౌఖ్యము గోరకె మనసా॥ రాం
తల్లి దండ్రి హితు లెల్లను మనసా । కల్లని మదిలో దలచవె మనసా
బళ్ల సీతారామరాజవర్యుని పాలించెను హరి నమ్మవె మనసా॥ రాం॥

వ॥ ఇట్లు హరిస్మరణ చేయుచు తండ్రికడకు వచ్చిన బాలుని హిరణ్యకశిపుడు జూచి కరంబు బట్టి,

కీర్తన

వినుమిక ప్రహ్లాదా । యీగతి చెడి మనకేలా, వాదా ॥వి॥
బుధులకా [illegible] నీక గోర్కెలు గలదిరో శ్రీహరి అసురులకును
మనుజులకొసగేల । నీ వాతని స్మరియించగ [illegible] యిది మేలా గుణశీలా
ఉప్పుసముద్రమున పాలధార [illegible] పాలు [illegible]॥ విను॥

వ॥ తనయా! బాలుండవగుటచే నీ మాటలు ఈగతి గోలుమచుంటివి. అతడు మనకు బద్ధ పగవాడు. గాన నీవు గురువులకడ జదువు కొనవలయు.

కం॥ [illegible]
[illegible]
[illegible]
జదివించెద నాయ్య [illegible] జదువుము తండ్రీ॥

ప్రహ్లా:—నాయనా! నీయిచ్చవచ్చినట్లు చేయుదుము.

హిర:—మంత్రివరా! ఈ బాలుని చండామార్కులవారికడకు బంపి సమస్తకులవిద్యలను నేర్పి వాని నిటకు త్వరలో దోడ్కొని వచ్చునట్లు నియమింపుము.

మంత్రి:—ప్రహ్లాదా బడికి పోదము రమ్ము.

ప్రహ్లా:—చిత్తము. స్వామీ!

మంత్రి:—గురుపుత్రా! ఇతనికి కులశాస్త్రంబులన్నియు గరిపి త్వరలో రాజుకడకు దోడ్కొనిరమ్ము.

గురువు:—చిత్తము.

హిర:—మంత్రివర్యులారా! ప్రహ్లాదుం డేమిజదివెను? గురుపుత్రుం డేమిజెప్పెను? విన నామనంబు త్వరబడజొచ్చె. వానిని నాసభకు రప్పింపుడు.

మంత్రి:—స్వామీ! ఇదిగో ప్రహ్లాదుడు వచ్చియున్నవాడు.

హిర:—తనయా! పుత్రునిసంభాషణంబులు తలిదండ్రాదులకు కర్ణభూషణంబులు. గావున నీవు జదివిన శాస్త్రంబులో నొకపద్యంబు జదివి తాత్పర్యముచు చెప్పుము.

ప్రహ్లా:—తండ్రీ!

కం॥ చదివించిరి నను గురువులు
చదివితి ధర్మార్థముఖుర శాస్త్రంబు
నే జదివినవిగలవు పెక్కులు
జదువులలో మర్మమెల్ల జదివితి తండ్రీ॥

హిర:—పుత్రా! ఏల నీవిట్లు హరిని బొగడెదవు. గురు డెన్ని శాస్త్రంబులు జెప్పినను హరిగిరియని మరిమరినాయెదుట ఏలప్రేలెదవు.

ప్రహ్లాదుడు
కీర్తన

జనకామనవివినుమా। జలజాక్షునిశోనువైరమేలచాలునుజనకా॥జ॥
చూడు శ్రీహరితోసరియగువాడు । ముల్లోకములందున
లేడు పదునాల్గుభువనములు వాడు । గల్పించిబ్రోవుచు
న్నాడు నామాటలునమ్ముమునేడు। ఇదిబాడిగాదు భక్తపాలకుండని
బాడుచుండె సకల వేదశాస్త్రము లాడరాని భాష లాడువారికి
కీడుగలుగు దా. తిలోన నిరతము॥ జనకా॥

అగునా అల వానితోను పగతగునా । పులి విన్న దైన హరి
అగునా నీ కిల ఇది ధర్మం బగునా నీ వతనిదిట్ట మే
లగునా నీవాని గెల్వ నీ లగునా సాభగ వాహానుడు ఖిలలోకనాథుడు
కలుషహారుడు పూలపల్లినిలయుడు నగవృగాదు నాదు మొర విని
శ్రీనాథుతోను జెల్మి చేయగోరుము॥ జనకా॥

హిర:—ఓ మంత్రివరా! గురుతనయు నిటకు రప్పింపుము.

మంత్రి:—ఇదిగో! వచ్చుచున్నారు స్వామీ!

హిరణ్యకశిపుడు

కీర్తన ఆదితాళం—బేహాగ్ రాగం

నిలునిలు నిలు తులువ నీకు బలుకులు మరి నమ్మదగునె
కులగురు కొమరుడవటంచు కోరి నాకు సుతునంపితి॥ నిలు॥
బాలుని నీతోను నే బడికిబంపినాను చాలును వెనుకటి తెలివిని
నీళ్ల గలిపినావు ఛ ఛ। నిలు॥
క్రూరుడు దైత్యసంహారుడు పాపసంచారుడు సుగుణవిదూరుడు
గర్వాకారుడు మాకు శత్రునేరకు నానిపేరు వీడు నేడు మానడు
ఓరిపారుడాసు వెయినేరపితివి ఛీ ఛి దారిపట్టిపొమ్ము దైత్యఘాతక తెమ్ము॥ని॥

చండామార్కులు

దర్వు ఏకతాళము—ముఖారి

అయ్యాసామీ యిది యేమిర ప్రహ్లాద । సభ నాడరాని మాటలెల్ల
నేడు నాడుచుంటివి గద॥ అయ్యా॥
మొంతో, గారాబముతో । కంతుజనక పదములు మది
చింత జేయరాదని నే జెప్పగ లేదా । ఆదంతిసేలుహారినినీదు తండ్రి
ప్రాలబోగసుచుంటివింతదుండగీడువనుచుసుం తైన్యగహించనైతి॥అ॥
నే జెప్పిన శాస్త్రములలోని । ము క్కొకటయినను
నీ జనకుని యెదుట జదువ నేరవైతివి । భయమున జారి వైతివి నోరు

మాయమైతివి ఓ రాజశేఖరా బల్ల సీతారామరాజ చేయవట్టి
ఆ జలజాక్షుని చరితము అతివిధముల వినుపించితి॥ అయ్యా!

ఓ రాక్షసోత్తమా!

కం॥ నీపాఠము జదివితిమును
నీపాదములాన యిక విష్ణుని దలప
గోపింతుము దండింతుము
గోపింపకుమయ్యా దనుజకుంజర సింహా!

హిర:—అట్లయిన చండామార్కులు సకలశాస్త్రములు గరిపి భట్టవిరుదాంకితునిగా జేయు బాధ్యత మీదే నా కష్టము.

చండా:—అట్లయిన ప్రహ్లాద రమ్ము.

(బడికిపోయి) బాలకులారా! నేను స్నానాగారమునకు బోయి వచ్చుచున్నాడ. మీ మీ స్థానంబుల మీ మీ పాఠములు చక్కగా వల్లించుకొనుడు.

బాలురు:—చిత్తము స్వామీ!

ప్రహ్లా:—(బాలురజూచి) మిత్రులారా!

కం॥ చెప్పెడు చదువు మంచిది
చెప్పెడి గురులును చెప్పలు పొంతరగొనగా
నెప్పుడు మరచెడ వోల్లలు
చెప్పెద నొక చదువు వినుడు చిత్తము లలరన్॥

బాలు:—ప్రహ్లాదా! నీ విచ్చవచ్చినట్లు వినుచున్నారము.

ప్రహ్లా:—అట్లయినచో,

కీర్తన ఆదితాళము—బారువ

బాలులార రండి హరిభజన జేసుకొండి యిక జాలమేల వేగమేలెగండి
కాలము యూరికె బోదు । గడిచిన లాభము గనరు
ఆలస్యము జేయక యుండెదరు లేచి॥ బాలు

ఏమిచదువులయ్యా మన కేమిలాభమయ్యా । శ్రీ రాముని మననమునదల
చిన క్షేమము గలదు । మనకిక పాపము నిలదు । గురుపై
ప్రేమికవలదు శ్రీరాముని దలచినవారిక్ రాజ్య మేల పూజ్య మేల॥ బా॥
తనువు నిజముగాదు । ఈ ధనము నిలువబోదు । ధీ
పనికిమాలిన చదువువల్ల । పాపముసుండి । ఇక నా
మనవి వినుండి । మీరు మరచి పోకుండి । నా
డనయము సీతారామరాజున్ గ్రోవడ । దయచునిపరి॥ బాలు॥

వ॥ ఓ మాతులారా! మనకు భగవంతుడు శతవత్సరంబు లాయుర్దాయం బొసంగెను గ్రోంథ వలదు. ఎలన,

గీ॥ ఆయువందు సగంబు నిద్రకుగొంత
బాల్యయౌవనంబుల దుర్వ్యాయమునను
దగను నుండొంత రోగాంతములను ఛీ ఛీ
మిగులునది కలు వృద్ధాప్యము ధరిత్రి।

వ॥ అన్నలారా! చూచితిరా! మన కొంత యాయువుగలదో. గాన మనకు చక్కని మార్గ మొక్కటి గలదు. వినుడు.

గీ॥ భక్తిగాక వేరు పరమార్గమును లేదు
ముక్తి సులభమయ్యె మూల మిదియె
భక్తిగన్నవాడె బ్రహ్మంబదేవుండు
భక్తిగన్నవాడె భాగవతుడు.

కీర్తన ఆదితాళం—కాఫి

నీటిబుగ్గ మానవదేహము । నిజముగాదో హితులారా
యేటికి సంసారమునే । యేటికోమని గేదరా॥ నీటి॥
మీతాతముత్తాతలు । మరి యెట్లోవ పడిపోయిరో
అట్లోవ యేమూకు తప్పదంచు మొంచితిరుగరే॥ నీటి॥

దుమ్ములు రక్తమాంసము గోలుతో మరి జేసేగా
వమ్మురా దెన్నటికైనా । నాశమై మరి పోవుగా॥ సీటి॥

(చండామార్కులు జూచి) అయ్యయ్యో! ఇది యేమిఅల్లరి ప్రహ్లాదా!

ప్రహ్లా:—ఏమియున్నది! భగవద్భక్తి.

చం:—సీ॥ చెప్పినరీతిగా చెప్పనేర వదేర
ప్ర:— చెప్పె నారదుడు నా చింతవోవంగ
చం:— చెంపలువేతు నీ చిన్నిబుద్ధి తొలంగ
ప్ర:— ఖలుల చెంపలువేయు ఘనవిభుండు
చం:— పట్టికొట్టింతు నీ బాలులచే సుమా
ప్ర:— కొట్టుదుష్టుల నమ్మకుండు తలగి
చం:— తల్లిదండ్రులకంటె మైన మిన్నాయెరా
ప్ర:— విష్ణుదేవుం డటంచు వినవె నీవు
చం:— గీ॥ మంచివాడవె బుడితివి మహినిపుత్రా
ప్ర:— మంచివారిని బ్రోచును మాధవుండు
చం:— తండ్రిమ్రోలను ఈపేరు దలుపవద్దు
ప్ర:— మరుపురాదేమి సేతునో గురువరేణ్యా॥

చం:—ప్రహ్లాదా! తా చెడినకోతి వనమెల్ల జెరపినట్లు నీవు చెడినదేగాక యిబ్బాలురనెల్ల విష్ణుభక్తులుగా జేసితివి. నీవిట నిల్వదగవు. నీతండ్రితో చెప్పి నీకు దగిన దండన చేయించెదరమ్ము.

(అని ప్రహ్లాదుని దోడ్కొనివెళ్లి) రాజునుంగని

గీ॥ పాఠశాలనున్న బాలురకెల్లను
విష్ణుదేవుడంచు వినికి చేసె
వారినెల్ల భక్తవరులుగా జేసె
నింకేమి సేతునయ్య ఇతనిరాజా॥

వ॥ రాజా! ఇతని కెన్నివిధముల హితవులుగరపినను తాపట్టిన పట్టు విడువకుండె. ఇతని నింక నీవేమి చేసుకొందువో నే నెరుగను.

హిర:—(ప్రహ్లాదునిజూచి) ఓరీ! దుష్టుడా! ఇటురమ్ము.

కం॥ దిక్కులు గెలచితి నన్నియు
దిక్కెవ్వరోరి నీకు దేవేంద్రాదుల్
దిక్కులు రాజుల లేరొక
దిక్కరుగక గొలుతు రతడె దిక్కని నన్నున్॥

హిరణ్యకశపుడు

కీర్తన ఆదితాళం—పూరి కల్యాణి

ఎవడురా హరియనువాడెవడురా హరిగిరి యని మరి మరి
యీ ధరను బొగడ తగదు తగదు॥ ఎవ॥
నాదు సెలవుమీరియు నా దేవేంద్రుడు వెలయునురా
నాదుయాజ్ఞమీరి యముడు నడువడు యీ వర్ణుడో
యేదారికి బోనొల్లడు ఇంకెవ్వడు నిన్నేలును
ఓ దారిద్రుడా హరి యని పూరికె వాగెదవు ఛీ ఛీ॥ ఎవ॥
పంచభూతములు నన్నుమించి నడువలే దెన్నడు
ఎచ్చి రాజహంసలు నన్నాదరించి చరించలేదు
పంచాననుడైనను యీ భారతి పతియైనను యీ
పంచబాణుడైనను స్మరించి తిరుగలేడుగదర॥ ఎవ॥

కం॥ ఎక్కడ గల దేక్రియ
చక్కటివర్తించు నెట్టి జాడను వచ్చున్
జక్కడతు నిన్ను విష్ణుని
బెక్కులు ప్రేలెదవు వాని భృత్యుని పగిదిన్॥

ప్రహ్లాదుడు

కీర్తన ఆదితాళం—బిల్హరి

అయ్యా నామాట లాలకింపుమా । మాను
నయ్యాయమును స్మరియింపుమా। అయ్యా॥
అరిషడ్వర్గములజయింపుమా। నీమనసు వెనుకనుసింపకుమా॥అ॥
ధనధాన్యములగానమ్మకుమా। యిహపరములు నిజమనియెంచకుమా॥అ॥

హిర:—మంత్రీ! గ్రుడ్డిపోయిపిల్లను వెక్కిరించి విసుగుల ఇరవు నాకు హితవులు బోధించుచున్నాడు. వీనిని వేగులవాండ్లకు వప్పగించి బుద్ధి వచ్చునట్లు శిక్షింప నియమింపుము.

మంత్రి:—చిత్తముస్వామీ! (అనిప్రహ్లాదునికోటగానిపోయి) వేగులవాండ్రకప్పగించిన వారు ప్రహ్లాదునిజూచి,

కీర్తన—ఆది

కత్తులచే బొడిచెదమిక భక్తిని విడువుమురా। వృత్తిది గాదుర నీకీ
మతమేమిరా ఛీ ఛీ॥ కత్తు॥
హరి గిరి యని మరి మరి యిట్లు మొరలిడ విధియేరా
సురలును కిన్నరలు మమ్ము। జూచి హడలుచున్నారు ఛీ॥ కత్తు॥
బళ్లి సీతారామరాజ భక్తునేలునట్టి। పిడుగులాగ్గనిడలచిన మేను
చిల్లుచిల్లులై పోవును॥ కత్తు॥

హిర:—మంత్రివరా! ప్రహ్లాదున కేమైన సుగుణ మబ్బినదా?

మం:—ప్రహ్లాదుడు హరిభజన చేయుచున్నాడు స్వామీ?

హిర:—అట్లయిన వాని నిటకు రప్పింపుము.

ప్రహ్లాదుడు

కీర్తన

కరుణరాదా నామీద। కమలామనోహరా॥ కరు॥
వరద్వారకా తిరుపతిపురి నివాసా॥ కరు॥

వరదాభయకరా । భక్తజనాధారా
నిరుపమ చెంత నీలమేఘ శరీరా। కరు॥

హిర:—ఓ భటులారా! ఈ దుర్మార్గుని దోడ్కొనిపోయి తల్లి యగు లీలావతికడ నప్పగింపుడు.

భట:—ప్రహ్లాదా! రమ్ము.

ప్రహ్లా:—నడువుడు. ఇదె వచ్చుచున్నవాడను.

భట:—అమ్మా! ఇదుగో ప్రహ్లాదుడు. వీని నట్లయిన హరి భక్తి విడునట్లు [illegible] పుమమ్మా!

లీలావతి ప్రహ్లాదుల సంవాదము

[illegible] రూపక — తా

లీ:—ఏమిరా ప్రహ్లాద నీకు । ఇంత పాపబుద్ధి గలిగె
నాము [illegible] నైతివి । న్యాయమా నా చిన్నితనయా
[illegible] యుద్ధై । [illegible] కొనినవి [illegible]
[illegible] నాపకు నా [illegible] కేటికి। ఏమి॥

ప్ర: అమ్మా నా [illegible] । [illegible] లేక [illegible]నా
ముమ్మా [illegible] । [illegible] పుచుంటి
[illegible] । దనుజా [illegible]
[illegible] । [illegible] నా [illegible]॥ కమ్మా॥

లీ:—ఎన్నాళ్ళకో నినుఁ గంటిని । అనా [illegible] సుఖములచే
మిన్నంటి చరించక । యీ చిన్నతనపు చేష్టలచే
నున్న నీ తండ్రి హా । మన్ని [illegible] తనక త్తిచే
నిన్ను నరుకుమనుచును సేవిన్నను మొఱ్ఱోర్చుకొందు॥ ఏమి॥

ప్ర:-పుట్టినను పోషింపను గిట్టింపను కర్తయు నగు
గట్టుదారి భజనేయు నట్టివారి కేలోటును
పట్టదు శ్రీవెంకటాచలపతియైన గోపాలుడు యా
భట్టు సీతరామరాజ భక్తుని రక్షింపలేదా॥ అమ్మా॥

హిర:—భటులారా! ప్రహ్లాదు డెంతమట్టుకు పండితుడాయెను చూతము. లీలావతిని దోడ్కొనిరమ్మని నియమింపుడు.

భటు:—అమ్మా! లీలావతీ! ప్రహ్లాదునితో మీరు రాజుకడకు రావలయునని సెలవైనది.

లీలా:—అట్లయిన ప్రహ్లాదా! రమ్ము.

(రాజునుగాంచి నమస్కరించి)

దరువు ఆదితాళం.—మోహన

ప్రాణనాథ నా మనవి యాలింపుమా
దీనుడైన ప్రహ్లాదుని రక్షింపుము॥ ప్రాణ॥
తప్పొప్పు లెంచమని తనయుని మీరిట్లు
గొప్పశిక్ష జేయ కూడునా సుప్రైనా॥ ప్రాణ॥
కొమరులకొరకై పుడమివార లెక్కెక్కి
యుగములు బహుమారు తపించా దయతేజా॥ ప్రాణ॥
ఇంతినా పుత్రునకేమి కీడుగలుగు
పంతమా మొనగాడికొడుకునితో పోరు॥ ప్రాణ॥
బళ్ల సీతారామరాజ భర్త నేలు ఇటు
మాల్లోకో వైరము మానకేల నాధా॥ ప్రాణ॥

హిర:—సఖీ! నీవిక బలుకదగదు. నీపాట చాలింపుము. (ప్రహ్లాదుని జూచి) ఓరి! డింభకా! హరి మనకు పగవాడని యెన్ని విధముల గరపినను స్మరియించుట మానవుగదా!

ప్రహ్లా:—తండ్రీ!

కీర్తన

వైరము మానుమిక ఓజనకా వైరము మానుమిక
పరమదయాళుడు పాపవిదూరుడు సరసిజనేత్రుడు సద్గుణపాత్రుడు

సురలనెల్ల సర్వకాలములలో జూచి నిష్టసంపదల నొసంగుచు మరువనట్టి లోకపాలకుకుగదా మనల నేలరక్షింపను మనమున! వైరి! సర్వేశ్వరుడని పేరువహించెను। సర్వగుణాత్ముడై కీర్తినిమించెను సర్వవిభుండై సర్వసాక్షియై శర్వునిచే కొనియాడబడెనుగదా! వైరి!

హిర:—ఓభటులారా! వీనికెన్నిహితవులు చెప్పిన పెడచెవులనే పెట్టుచున్నాడు. వీని బ్రతుకుకొరకు మనమెంచతగదు. పాములవాండ్రను పాములసహితముగా దోడ్కొనిరండు.

భటు:—చిత్తము స్వామీ! (పోయి మరల వచ్చి) ఇదుగో! పాములవాండ్రు వచ్చియున్నారు.

ద్విపద॥ పాములవాడ నా బాలుడటంచు మోమాటముడు మాని
పాములజూప హరిభక్తివికచిన కరుణతో తెంపు హరి హరి
యన్న గదిమించిరంత॥

పాము:—సామీ! నా సప్పాలు సప్పాలుగావు. అమ్మగారి పుత్తిలో పట్టినాయి సూడండి. గాలికిల్లలాడ్తాయి. ప్రహ్లాదా! రమ్మా మా బసకు.

దర్వు.—ఏకతాళము

పాములచే గరిపించెద। సామిని విడువుమురా॥ పాము॥
నామాటలు వినకున్న। క్షేమము గలుగదురా॥ పాము॥
తల్లిదండ్రికంటె వేరె। దైవము ఎవ్వాడురా
కల్లశాస్త్రములునమ్మి। అల్లరిగా తిరగకురా॥ పాము॥

వ॥ ఓరి ప్రహ్లాదా! హరిహరి యని మొరిగిన ఈ పాములచే గరిపించెద నిక యామాట విడువుమురా.

ప్రహ్లాదుడు

కీర్తన ఏకతాళము—భైరవి

పాములవాడా పాములజూప నా। సామినిమరతునా

రామ రామ సీతాకాంత । వైరివాడ వైతివిరా
కామవైరివినుతుడు । గలుగడే నాపాలిట వో॥ పాము॥
పాములపై సదా బండెడుదేవుని । వేమరు విడువక వేడుచునుండిన
ఆమహాపురుషుడునతివిధములచే । పేరుజూడకున్న ధాత్రిలోపల॥పా॥
కరిమకరిచే గరువగబడి । వనధని హరిహరి యని మొరివేడా । ఆ
శరధిశయను డా జాడ । గనికరముతోడ వానిజూచి గావడె
ఖలుషపుంజ పో పోరా । నీ సొగసుమంబు సాగదురా
ఈధరనుబల్లసీతారామరాజుని। దయనుజూచుచు నూత్నునివన్నితి॥పా॥

హిరం:—ఓ మంత్రివరా! పాములవాండ్రేమైరి? ప్రహ్లాదుం డేమాయెను?

మంత్రి:—స్వామీ! ప్రహ్లాదుని పాములచే గరపింపజేసియు పాములు. పాములవాండ్రునుజచ్చిరి. ప్రహ్లాదుడు హరిభజన చేయుచున్నాడు.

హిరం:—ఏమిచిత్రము! ఏమిచిత్రము! ప్రహ్లాదుని త్వరగా రప్పింపుము.

ప్రహ్లాదుడు

దర్వు ఆది—ధన్యాసిరాగము

నామీద కోపమేలరా । శ్రీరామచంద్ర మొక్కెదరా
కామజనక అల్లనాడుశబరినిగాచినావటంచువింటినయ్యయ్యో॥ నా॥
చిన్ననాటనుంచి నీదు భజనయు । జేయుచున్నాడు పాపరాసిని
కన్నులెత్తిచూచి బాపవేమిర । కమలనాథ వేడునిక్కెగలదా॥ నా॥
సరవితోను వ్రాలపల్లియను వరపురమునందు వెలసినట్టి దేవా
ధరను బల్లసీతరామరాజుని । దయనుజూచిబ్రోచినావుగావా॥ నా॥

హిరం:—హరిభజన చేయుచు వచ్చుచున్న పుత్రునిజూచి,

కీర్తన ఆది—కాఫీ

తనయా శ్రీహరిని విడువరా నీకేమిలోటు॥ తన॥

విషయములో నే జెప్పిన వినవదేమి గనవదేమి॥ తన॥
అనయము శ్రీహరిహరి యని మనమున దలచెదవు ధీ
దనుజా తకుడంచు పేరు దాల్చినాడుగా యా
కనకాంబరు డనిశము నిల । మనకును బహుపగవాడగు॥ తన॥
ధరణినెల్ల చాపచుట్టి గొనిపోవ నారదుడరిగి కేశవునితో డను
మొరబెట్టగ వేగము యా । సిరివరు డల్రక్రోధముచే శరధికడకుజని
జోరబడి ఎంహాహాకమును దాల్చియు వసునేత్రుని శిరముబట్టి
కరుణమాలి వాని యముని । కడకును బంపిన గాథలు
హరిహరా నివే మెరుగవు । అతడతికుష్టుడనుమ్ము హరిహరియనకు
శ్రీవరునిదలచకు । ఈకరి శేనివడచినవిన్ను కఠినశిక్ష జేతునిన్ను॥తన॥
సురలను సాధించితి । కిన్నరలను బరిమార్చితి । యా
సురపతుల నెల్లబట్టి । నురుమాడితి గంధర్వుల
బహుగుంపు పారించితిరా । బలుయక్షుల హడలించితి
హరిచంద్రదాకాలనాడు । యూక్షలోనలిపితికిం।పురుషుల సిద్ధులనట్టితి
నరులబాధ పట్టించియు ముకరిశేని వెరనాదని నే దొరలంచును దలచలేదు
పగనుకష్టుడైయున లక్ష్మి । వరుడెన్ననసహ్యమగును । వెరపేలనురా
శ్రీహర హర యనగా కరుణతోను సీతారామరాజ కవిని బ్రోచు
నేము గాని । తనయా॥

వా॥ ఓయిమంత్రీ! ఇతనికి మంచిమాటలచే బోధించిన నత్తెక్కు చున్నాడు. పర్వతశిఖరంబులపైనుంచి నేలబడద్రోయింపుము. ఇదియే ముమ్మాటికి సెలవు.

భటు:—చిత్తమున్నాదిరా! ప్రహ్లాదా! రమ్ము. (అని పోయి) ఈ కొండపై కెక్కుము.

ప్రహ్లా:—ఇదే యెక్కుచున్నవాడ. రండు. మీ రేమిచేయ దలచిరో చేయుడు.

(భటులు ప్రహ్లాదుని క్రిందపడద్రోసిన భూదేవి చేతులొగ్గి యబ్బాలుని బట్టి పాదిగిట చేర్చుకుని)

కీర్తన

భయములేదు నీకింకుల । బాలకా శ్రీహరియు గలడు
దయముతోడ వానినెపుడు । నమ్ముము నిరతమ్ము ఆదినా
రాయణుడే నినుగను॥ భయ॥
సర్వేశ్వరు డకలంకుడు । సకలాంతర్యామి యతడు
శర్వనుతుని స్మరియించిన కరువు లేదు । ఘనసౌఖ్యము
లిచ్చుని నిరతముగలుగును । సర్వమున కతడుగుదు
మరువరాదు నీవెప్పుడు । మన్నింపును నాపల్కులు॥ భయ॥
గిరులపైని నిన్ను బెట్టి । బిరబిర దద్రోచిన యీ
సురభటులకు సేమిగల్లు చోద్యమాయె నాకిప్పుడు
విరివిగ శ్రీనాలపల్లి పురవరమున వెలసి మేగ
ధరను బల్ల సీతారామ దాసాప్తుడే నినుగను॥ భయ॥

హిర:—మంత్రివరా! ప్రహ్లాదుడేమాయెను. భటులేమయిరి.

మంత్రి:—భటులు వచ్చిరి. ప్రహ్లాదుడు హరిభజన జేయుచు లీలావతికడ నుండెనట స్వామీ!

హిర:—అట్లాగునా.

లీలావతి

దర్బా ఆది—ముఖారి

అయ్యయ్యో యీసుతుడు । తండ్రి ఆజ్ఞమీరి నడువసాగె
నన్యాయముగ సేనిప్పుడు । ఎంతచెప్పినా వినడు ఎరుగన
ట్టి యీ బాలకునకు ఎవరు యీదుర్బోధ చేసిరో హా రామా హా రా
యీయింటిపోరు అణుగుటెట్లో తెలియరాదు॥ అయ్యో॥

కుర్యాలు శోధించినా వినకు । కుట్టిలు శోధించినా వినకు
ధరను బల్ల సీతారామదాసు నేలు హరిని వినకు॥ అయ్యో॥

హిర:—మంత్రీ! ప్రహ్లాదుని, లీలావతిని యిటకు రప్పింపుము.

మం:—(కంపించి) వచ్చుచున్నాను స్వామీ!

ప్రహ్లాదుడు

దర్వు జుల్వా—ముఖారి

రామా ఇన వంశాంబుధి సోమా । ఘనరాక్షస వి
రామా నన్ను ప్రేమతో గనరాదా । నామీద వాద॥ రా॥
కరిమకరియు బహుకాలము । కదనంబును జరిపియు నా
కరిబాధకునోర్వలేక దేవా । ననుకరుణింపుముయని వేడగానీవా మ
కరిద్రుంచి బ్రోచినావుగావా శైవాలాను॥ రా॥
జనకునినాజ్ఞయు శిరసి । ముని వినువకి దాల్చియు సీ
తనుగోల్పోని అడవి కేగ లేదా । రావణునిగూల్చను వేగి రాల్పలేదా
రాణిని గూడియు సాకేతకు రావా మహానుభావ॥ రా॥
శరధిశయన నిన్నునేను । పరిపరి విధముల వేడగ
కరుణించెడ మమ్ముగావుమయ్యా । నీకన్న బంధువును లేరుగదయ్యా
ఈధరను బల్ల సీతారామదాసార్చిత పాలవల్లి॥ రా॥

వ॥ ఇట్లు హరిని జొగడుచు ప్రహ్లాదుడు సంచరించుచున్నాడని, కోపోద్దీపితమనస్కుండగుచు రాజును లీలావతి చూచి,

సంవాదము

దర్వు పంతువరాళి—తన్యాసి

ప్రాణనాథ నీకిది తగునా । అజ్ఞానియైన బాలుని పై॥ ప్రాణ॥
వేణుగానలోలుని జూచి । వేడగతగదటంచు బ్రోద్ధ
బూని యెంత చెప్పిన యేమి । మానడు నేను యేమి తెలుపు॥ ప్రాణ॥

హి:-తరుణీ నీవేమి యెఱుగవు । ఈతనయుఁడు నడచేనడవడి॥ తరు॥
సరసిజదళనేత్రుఁడు బహు శత్రువు డల నాసిపేరు
మరిమరి వినుతింపవలదని । మందలించినను వినఁడే
తెరవున ఈదుర్మార్గుని । వరమార్గము లోనకు నే
జేరియుంపఁగ చేయుట యది । జెడగాదు చిద్దకునుమ॥ తరు॥
లీ:-చంటివాని కేమి తెలుసును । వైకుంఠుడు పగవాడటంచు
వెంటరుంకునట్టి హితులే । మంకే యదే యనుచునుండు
తుంటవిల్లుజనకుడాతో । దుశ్చితుడని ఎరుగకట॥ ప్రాణ॥
హి:-తెలియదగిన వారిచేత పలువిధముల జెప్పించ ధీ
తులువతనను వినఁడు యీదుర్మార్గుని శిక్షింపక
కలికిరో విడిచిన పాపము గలదే తెలివగ్రములగు
తెలియజెప్పి వానిబుద్ధి ద్రిప్పుట మనకిప్పు ఘనము॥ తరు॥
లీ:-ధరను బల్ల సీతారామ దాసునేలునట్టి లక్ష్మీ
వరుడు మనకులంబునకును వైరియనుచు నెరుగఁడు॥ ప్రాణ॥

హిర:—కాంతా! నీవితని దోడ్కొనిపోయి ఏకాంతంబున మన మతమును బోధింపుము.

లీలా:—చిత్తము. ప్రహ్లాదా! రమ్ము. (అని బోవుచు)

కీర్తన అటతాళం—శహనారాగము

మానుమో తనయా హరి । మనకెంతో బగవాడు
దీనూనివలె నీవు । వానీ భజించుట॥ మాను॥
ఎన్నోనోములు నోసి । ఎన్నో యాత్రలుజేసి
నిన్నుగంటిని నాడు । విన్నాప మాలింపు
మన్న నీజనకుండు తన చే । నున్న ఖడ్గముచేత వేగము
నిన్నుద్రుంచుననంగవిని నా । కన్నకడుపెటులోర్చునయ్యయో॥ మా॥

సరసిజనేత్రుడా । సామీ గోపాలుడా
సురవైరియని తాను బిరుదు వహించేను
విరివిగా పూలపల్లిపురమున వెలసివేగమె సంతసంబున
ధరను బళ్ల సీతారామదాసు నేలిన వరమురారిని॥ మా॥

ప్రహ్లా:—అమ్మా! ఇటువిను.

సీ॥ కమలాక్షులీలలు గలవైనమురుపని తలపుమేలనినదే తల్లితల్లి
హరినామస్మరణయునుపవగూడదటంచుతగవుపెట్టినవాడె తండ్రితండ్రి
పరమేశుకన్న దైవము లేదు లేడని గురునిజూపినవాడె గురుగురుండు
యిందిరారమణుని హృదయ బ[illegible]దున బంధించుమనువాడె బంధుజనుడు

గీ॥ రామనామంబు వినుటంగ రాదటంచు
హితముచెప్పినవాడె పో హితుడుహితుడు
నామజపకుని నెవ్వాడు ప్రేమమీర
భజనచేసినవాడె పో భక్తుడమ్మా॥

హిర:—మంత్రివరా! ప్రహ్లాదు డెంత నీతివంతుడామెనో దోషాల్నిరవున్న.

మం:—చిత్తముస్వామీ!

ప్రహ్లాదుడు

కీర్తన ఆది — కాఫీ

కరుణించరా కమలామనోహరా॥
పరమపురుష నిన్ను నేను గొల్చితి పాపశయన భక్తపాలనా
సరసిజాక్ష నీదుపాదములు నే స్మరణ జేయుచున్న నీమ డెందము
కరుగదేమిసేతు లోకరక్షక కమలనాభ పాపనాశనా॥ కరు॥
తల్లిదండ్రి తాత నేనీవని పుల్లమందు నెవ్వరేను సతతము
చెల్లుమీర భజన చేయుచుంటిని నల్లరేద నన్ను వేగమె॥ కరు॥

సరవిగాను వ్రాలపల్లి పురవరవాసు వేణుగోపబాలకా
ధరను బళ్ల సీతారామరాట్కవి దాసపాల సుగుణాలవాల॥ కరు॥
తాకిటతక ఝుకిట తకతకతక తత్తకాంగు ధిమితకిట తకిట॥ కరు॥

హిర:—(పాముమచ్చుచున్న ప్రహ్లాదునిజూచి)

కీర్తన

మాట వినవిదేరా మామాటమునా యొంతో జెప్పిన మ
హాటకాంబరధారి యని అంగలారుచుంటివి ఛీ ఛీ॥ మాట॥
తల్లిదండ్రికింటె వేరే దైవము ఎవ్వాడురా
కల్లశాస్త్రములునమ్మి అల్లరిగా తిరుగకురా॥ మాట॥
ధరను వ్రాలపల్లి పుర ధాముడైన గోపాలుడు
పరుషములను మానక నీ నరయుము ఇదినమ్ము పుత్రా॥ మాట॥

ప్రహ్లా:—తండ్రీ! మీరెన్ని బోధించినను హరిని విడువజాలను.

కీర్తన ఆది—కేదారగౌళ

దారికెదురా హరినమ్మి భక్తి మనుగుయీ నరజన్మము ఈధరణిలోపలనవ్వా॥దా॥
కర్వుదర శ్రీరాముని విరతము స్మరణజేసి తరియింపగవచ్చును॥ దా॥
ఇలలోపల లెక్కలేని జన్మములు ఎత్తి ఎత్తి నేనారీతి నయ్యయో
గలిగినేను పూర్వపుణ్యవశమున కమలనాభు దర్శింప దగినైతి॥ దా॥
బళ్ల సీతారామ భక్తునేలుపిరుమార్గు వ్రాజ నామానసమందున
పల్లుబారినను విడువగారా వ్రాలపల్లి శ్రీరాముని దాసుడనయ్యెద॥దా॥

హిర:—సుంత్రీ! ఇక నీని బ్రతుకునకై భ్రాంతిపడరాదు. విషదాయకు నిటకు రప్పింపుము.

మం:—చిత్తముస్వామీ!

హిర:—(వచ్చియున్న విషదాయకునిజూచి) ఓరీ విషదాయకా! వీని బ్రతుకునకు ఎంతమాత్రము ఎంచక విషమును ద్రాగింపుము.

విష:—చిత్తమురాజా! ప్రహ్లాదా! తమ్ము

విషదాయకుడు:—(ప్రహ్లాదుని జూచి)

కీర్తన ఆది—ధన్యాసి

విషమునోసఁ జంపెద నిక విడువర హరిభక్తిని
మృషగాదిది జూడుము నీ మేలెంచెద నో బాలక॥ విష॥
ఎంతనీకు బోధించిన యింత వంతమేలరా
దంతివరదు డేమిచేయు నిప్పుడు యీ పాత్రజూడు॥ విష॥
కన్నతండ్రి కాజ్ఞ ఎప్పు డున్నాడుగ దేవుడు
కన్నతల్లి మాటలు విని కొన్న బాధ మేమిగ నా॥ విష॥

ప్రహ్లాదుడు

కీర్తన

కరుణఁగను గాదా నను నీకరుణ నేలవేరా దేవా
జగముపుణ్య ధనపాపనాశ ని పాదంబుల స్మరియింపుచునుంటిని
విషపానము నిరుపించి నాపై విషధారల సవరించిన నాపై
విషపాత్రను నిక్షేపము జేయుచు గూడా విను వైకుంఠపురీశా॥క॥

లీలావతి:—అమ్మా సఖులారా! ప్రహ్లాదుని ఒకనాడు ఇటకు దోడ్కొనిరండు.

చెలి:—చిత్తము. (పోవుదురు)

లీలావతి

కీర్తన ఆది—భూపాల

అకటా దైవమా యీ వికటమైన బాలు నెట్లు బోధింతునో॥ అక॥
సకలమునకు నీవె గతని మరి సంస్తుతించె నేను నాదు బాలకు॥సక॥
పాములచే గరిపించెదనంచు బహు పట్టుబట్టినాడు వేగమె
పాములవారిచేను తోడుకురమ్మని భటులనంపినాడు ముందిక
నేమగునో నీ కఠినశాసనము నిలుపువాడు లేడు నే
నేమిసేతు దండ్రిమాట వినుమని ఎన్నినాళ్లు మొర్రబెట్టుకున్నను
నామాటలు పెడచెవులబెట్టెనిక కావుమనుచు నీ వెనుక మ్రొక్కెద॥సక॥

హరులచేత ద్రొక్కింపుడంచు బలు యాజ్ఞనిచ్చినాడు వేగమె
గిరులపైకి నెక్కించి ద్రోయుడని కినుకబూనినాడు విషమును
త్వరదెచ్చి బోయుడంచు రాక్షసవరుల నంపినాడు యిక నే
తెరవులేదు వీనిజూచి గావను దేవదేవ భక్తపాల మురహర
ధరను సీతరామరాజపాలక శరణుశరణు నాకు నీవెగతిగద॥ అక॥

చెలి:—(వచ్చి) అమ్మా! ప్రహ్లాదుని దోడితెచ్చినాను.

లీలా:—మంచిది. పుత్రా!

సంవాదము

కీర్తన అటతాళం—ముఖారి

ఇకనైనా మానావేరా శ్రీహరి భజనా॥ ఇక॥
ఇకనైనా మానావేమి యిందూధరుడు సురశత్రు
సకలసౌఖ్యము లిచ్చురా నాయనుద్దాపుత్రా॥ ఇక॥

ప్ర:-నేమానజాలానుగా । శ్రీహరిభజనా। నే॥
నేమానాజాలాను నీరాజాక్షేత్రాడు
ప్రేమాతో నన్బ్రోచునే యని నమ్మినానమ్మా॥ నే॥

లీ:-నీ పిన్నతండ్రిని తా హంధిహూనాడై
శ్రీపతివధియించెగా ప్రహ్లాదా॥ ఇక॥

ప్ర: శ్రీపాతి ఎవ్వేళ పాపాత్ములను జంపు
తాపాసులనుబ్రోచూనే ఇదినమ్ము మనమ్మా॥ నే॥

హిరః:—మంత్రివరా! ప్రహ్లాదుని యిటకురప్పింపుము.

మంత్రి:—చిత్తము.

హిరః:—(వచ్చుచున్న ప్రహ్లాదునిజూచి)

కీర్తన ఏకతాళం—ధన్యాసి

విడరా హరిభజనా ఓరిబుడుతా నామాటవినీ॥ విడ॥
జనుపేమియు లేక హరి అడుగులు గొలచెదవు ఛీ ఛీ॥ విడ॥

క్రూరగా నామాటలు వినవేరా నీకీనడతలు మేరా శాస్త్రంబులుగన
వేరా అతడనయము మనకును పగవాడగుమనక్షేమముగోరడు॥వి॥
నీతో సరి బాలకులకు ఈతీరుగ దుర్బోధలు
చేతనైనరీతి నీవు జెప్పితివి గదా మరి
నీస్తోవను వారినెల్ల నెమ్మదిగా నడిపితివట
పాతకా ఘాతకా చాల్ చాల్ చాల్ ఛీ ఛీ ఛీ॥ విడ॥
తలిదండ్రానుల కన్నా ఇలలోపల దేవుడు మ
గలడా శ్రీవ్యాలపల్లి నిలయుని స్మరియించుట యిక॥ విడ॥

ప్రహ్లా:—తండ్రీ! నే విడజాలను.

కీర్తన—కానడా

రామా నను బ్రోవవేమిరా భద్రాద్రి సీతా॥ రా॥
రామా అయోధ్యపురీ ధామా రణరంగభీమ॥ రా॥
రామా జనక నాపై ప్రేమగలుగని గుణధామా కమనీలమేఘ
శ్యామా సూత్రామా రవివంశ సోమ
వేమరు నే వినుతించిన నామనవియు విననైతివి॥ రా॥
ఏరా నీవాడనంటి రారా నామీద కోపమేరా కౌసల్య సుకు
మారా గుణశూరా రారా వేరా ఓ సారసదళ నేత్రుడ యిలసద్గుణగణపాత్రుడ శ్రీ॥
దేవా నీవింక వేగ రావా సీతారామరాజు నీవాడని యిద్దరిలో
బ్రోవా తేలేవా కేశవా శ్రీవ్యాలపల్లి॥ రా॥

లీలావతి

కీర్తన

తండ్రిమాట వినవదేమి తనయా పావనయా నీ॥ తం॥
తండ్రికంటె వేరు ధాత్రి దైవము ఎవ్వాడురా॥ తం॥
తల్లిదండ్రి మాటవినక అల్లరిగా తిరిగినా
పిల్లలు సుఖపడుట కల్ల పెద్దమాటలేలరా॥ తం॥

రారాజవు నీకేటికి రామభజన కొమరా
రారా నామాటలు వినవేరా ప్రహ్లాద నీను॥ రా॥

ప్రహ్లా:—అమ్మా! సెలవిడనజాల.

ఈశుని చరితము వినవమ్మా లక్ష్మీశుని చరితము
ఈశుడు పాపవినాశుడు లోకాశ్రితుడు రాముడుగా ఆఆఆఆ॥ ఈశు॥
వనమునదూరిసోమకుసిద్ధ్యాచిశ్రుతులనుబనిగొని తెచ్చెనుగా ఆఆఆఆ॥ ఈ॥
సరసిజనేత్రుడు సద్గుణపాత్రుడు పరమదయాళుడుగా ఆఆఆఆ॥ ఈ॥
వరపూలపల్లి పురవాసగోపాలుడు నిరతము నేచునమ్మ ఆఆఆఆ॥ ఈ॥

హిరణ్య:—ఓరీ దుష్టా

కీర్తన

పడిగోరె శ్రీహరి ఎందున్నాడురా
బాడితేక నాతన్నుని హృదయమై నశించెను॥ పడి॥
ఎందెందుజూచిన అందందే గలడటంచు
పందెము వేసితివి ఈ ముందున్న స్తంభమున జూపుము॥ పడి॥
పూలపల్లివాసుడైన బాలగోపాలుని
బాలకా జూపించిన నీ ప్రతిజ్ఞను మెచ్చెద ఫీ॥ పడి॥

ప్రహ్లా:—నాయనా!

౪౦॥ ఇందుగలడందులేడని
సందేహము లేదు చక్రి సర్వోపగతుం
డెందెందు వెదకిజూచిన
అందందే గలడు దానవాగ్రణి వింటే॥

హిరణ్య:—

౬౦॥ డింభక ఈ స్తంభంబున
అంభోరుహనేత్రు డిపుడు యగపడకున్నన్

జ్రుంభణముగ నీకదచే
కుంభిని నిన్నుగూల్చద్రోతుకురా వినుమా॥

ప్రహ్లా:—తండ్రీ! చిత్తము.

కీర్తన ఆది—నీలాంబరి

దేవదేవ ఇటురావా ఈ దీనుని మొరవిని బ్రోవా
సేవ చేయుచుంటిని లక్ష్మీశా పాపవినాశా ఓ॥ దేవ॥
ఈ స్తంభంబున నిన్నూ మరి యిపుడుజూపుమని నన్ను హరి
వాస్తవముగ నా జనకుడు బహుగతి వాదమాడి
జొచ్చె నాపై వైరంబును హెచ్చె సామి
నా స్తిమితంబు హితంబు జేయుటకు నారదాది మునీంద్రసన్నుతా॥ దే॥
కన్నతండ్రివను కొంటిబలుగ తులనుతింపుచునుంటిఓపన్నగారివాహనాప్ర
సన్నా పాపశయన యిటురారా నాప్రార్థన మరి వినవేరా ఓ
వెన్నదొంగ నన్ను తొంగభ నహార విమలరూప కమలనాభ భవహర॥ దే॥
ప్రేమతోను ననుగనుమా ఓ కామజనక ఇదివినుమా నన్
వేమరు నానాబాధలు బెట్టుచు నేపుచుండె న
య్యా మరి నన్నేల రాగదయ్యా ఓ ఇలా భూమిజ
రమణ పరాత్పర సీతారామ రాజపోష భక్తపాలక॥ దేవ॥

పంచచామరము

పరాత్పరా పతాకుబూని బాడిగాదు గావరా
ధరామరార్య లోకసన్నుతా ప్రచార వేగబ్రోవరా
కరుంగదేర నీమనంబు గాసినొంద నేలరా
పరుండనాపరేశ వూలపల్లి గోపబాలకా॥

కీర్తన—ఆదితాళము

అవతారించెను జూడరే అఖిలేశుడైన లక్ష్మీసతీరమణుడు।
పరమభక్తుడైనట్టి బాలకుని బాధ బెట్టుమాడి యా

సురకిన్నర కింపురుషుల నెల్లను చెరలబెట్టుచుండ జూచియు
పరమదయాళుండగు యాదేవుడు పాపహరుడు
సర్వలోకపాలుడు నిరతము భక్తులపాలిట వాడగు
నీరజాక్షు డమరనుతుడు ముదమున॥ అవు॥
సరవితోను శ్రీవిశాలపల్లిలో సామియైన శ్రీరామమూర్తి ఈ
ధరను బళ్ల సీతారామరాజునిదయను బ్రోచి ప్రహ్లాదునిగావను॥అ॥

వ॥ ఇట్లు బాలునిరక్షింప నరనారిరూపున వెలసి హరిని రాజుగని

ద్వి॥ నాపట్టిని నే బట్టికొట్టుదను నాతో వాదమదేలా
నీపుట్టుపుణునింగె దెల్పరా । నీచా నీకిది మేలా॥

వ॥ అనిన రాజుని హరి గని,

కీర్తన

ఓరీ దుర్మార్గ వితరా । హిరణ్యకశిప భీ॥ ఓరీ॥
వరా బాలుని బాధించుట మేరా । నిసూరతను సుతుపై
సేరా నీసూరత్వము దెలసేరా । లేలేరా పోపోరా భీభీపలుగాకీ॥ఓరీ॥
వేదంబులు గాల్పించిన వాడవు । సాదుజనుల బాధించిన వాడవు
మోదమలపరకాంతలగూడిన ఓదరిద్రుడా నిన్ను విడువనిక॥ ఓరీ॥
వూలపల్లి పురవాసుడైన గోపాలుని చరితము వినవా నీ
కేలగర్వమిటుగనవా నీ జోలి విడుమనిన విడుచువాడనా
చాలు చాలు నిన్నిద ద్రుంచెద నిక॥ ఓరీ॥

వ॥ అని వానినిబట్టి తొడపైబెట్టి గర్భముజీల్చి నేల బారవైచె
నంత దేవతలు,

కీర్తన

శరణు శరణు దేవా । మమ్ము బ్రోవావా॥
శరణు శరణు నీదు । చరణ కమలములు
మరి మరి నమ్మితిమీ । ఇక్క గొల్చితిమీ॥ శరణు॥

ప్రహ్లాదుడు చాలా భయ పడుచుండెను
ఆహ్లాదముగజూడవా రక్షింపవా॥ శరణు॥
సురలుపూలవానగురిపించిరినీ వరచూపులు వేడిమిదరుగాలేదేమి॥శ॥
ధర బళ్ల సీతారామ దాసపోషకా మమ్ము
కరుణతో బ్రోవవేమిరా శ్రీలక్ష్మీవరా। శరణు॥

వ॥ అని లక్ష్మియు, దేవతలు వేడిన అతనికోపము మారలేదు. అపుడు ప్రహ్లాదుడు ఎదుటబడి ఇట్లు స్తుతించె,

కీర్తన దశావతారి

హరిహరిహరి లక్ష్మీశా నన్నాదరించు లోకేశా
శరణుశరణు భవనాశా। ఇక కరుణింపుము పరమేశా మ
చ్ఛరూపమున బుట్టి అసుర సోమకాసురునిబట్టి బలు హెచ్చు
మీర వేదంబులు విధికిచ్చి బ్రోవలేదా శ్రీ॥ హరి॥
కూర్మరూపమున నీవు అంగుదంబు నెత్తినావు బహు
పేర్మిమీరా నమృతము సురలకు బెట్టినావు గావా శ్రీ॥ హరి॥
వరహారూపమున బుట్టి ఆ వసునేత్రుని బడిగొట్టి
ధారుణి స్థలంబు వేగ బ్రోచినావుగావా శ్రీ॥ హరి॥
నరసింహాకృతితోను ఈ వర స్తంభము నుంచియును వీ
రావంబుతో హిరణ్యకశిపుని జంపినవాడా శ్రీ॥ హరి॥
ఖ్యాతిమీరగా వటువై యాలమున బలవర్యుని బట్టి ఈ
పాతళంబు లోకమునకు బంపినావుగావయ్యా శ్రీ॥ హరి॥
పరశురాముమూపమున ఈధరణిలోపలను వెలసి
ఈరువాది యొక్కసారి నరపతులను ద్రుంచితివి శ్రీ॥ హరి॥
రాజవంశమున నీవు రఘురామమూర్తి వైనావు
తేజము ది రావణాది ధరులజంపితివయ్యా శ్రీ॥ హరి॥
ఇల బలరాముడవయ్యు అల ఖలులను జంపితివయ్యా ఓ
జలజాక్ష నీకోపంబును జల్లార్పుము మ్రొక్కెదను శ్రీ॥ హరి॥

బుద్ధరూపమున నీవు ధర బుట్టినావుగావయ్యా
ఈ ధరిత్రిలో కల్కివై దయజూడగదయ్యా శ్రీ॥ హరి॥
వూలపల్లి పురధామా నక్షత్రలు ... రామ
వైరనమృతా ఒకనక చేల గావేరా నమకురుణాశ్రీను బ్రోవారా ఓ
జలజనయనపాపశయనభవనుతచంద్రవదనమాయెవినుమిక శ్రీ॥హ॥

వ॥ అని వినుతించు శ్రీహరి చిరునగవున బాలునెత్తుకొని,

కీర్తన

తనకూ ఈరాజ్యములాగా నికేమిలేదు॥ తన॥
అనయమునను మనమున దలచినవాడవు సుతుడవయ్యా॥ తన॥
నీతిగాలు మానకుము ఖ్యాతిమీరి దీవెనాము
సీతాపతి భక్తులతో శ్రీనాదము పాడుము
నీతగ్గిని సహావిధముల ... బ్రోవుమయ్యా
నీతప్పులు మన్నించెద నిజమునిజము దనుజసుతుని। తన॥

వ॥ అని ప్రహ్లాదునకు బ్రహ్మాదిదేవతలతో సహా ... హరి వైకుంఠంబునకేగె. శ్రీమద్రామానుజ గోవిందా హరి॥

... విని ... వారు
లోకములోపల బహుసుఖంబులను శ్రీ... మరినోసగు॥

మంగళ హారతి.

హారతి గైకొనుమా। శ్రీరామచంద్రా॥ హా॥
హారతి గైకొను శ్రీరఘుపతి। సారసముఖులెల్లాసగును దెచ్చినా॥హా॥
దశరథనందన దానవమర్దనా। పశుపతినుతరంజనా పాపవిభంజనా॥హా॥
బంగరుపాత్రను ఫలముల పువ్వులు। అంగనామణులెల్లా పొంగుచు దెచ్చిన॥ హార॥
ధర బళ్ల సీతారామదాసుని బ్రోచిన
వర వూలపల్లి వాసా వరదా లోకేశా॥ హార॥



15270